Subject No.338

రి.క.నెం.2384/92/జి5.

విషయము :- నగరాభివృద్ధి సంస్థ - విశాఖపట్నం - భూ శ్రేణి/ ఉపయోగ మార్పు - సర్వే నెం.లు 249/7, 254/4 నుండి 12 మరియు 18 నుండి 25, 255/1 మరియు 4 నుండి 16, 256/2 నుండి 50 మరియు 52 నుండి 61 మరియు 258/4 నుండి 13 సారిక గ్రామము - విజయనగరం మండలం - గూర్చి.

—

ఎజెండా నోటు :

శ్రీయుతులు సి.హెచ్.అప్పల స్వామి మరియు కోరాడ అప్పన్న తదితరులు తరపున శ్రీ ఎస్.హెచ్.శంకర రెడ్డి, విజయనగరం వాస్తవ్యులు, భూ ఉపయోగ మార్పునకు అనగా, సర్వే నెం.249/7, 254/4 నుండి 12, 18 నుండి 25, 255/1, 4 నుండి 16, 256/2 నుండి 50 మరియు 52 నుండి 61, మరియు 258/4 నుండి 13 సారిక గ్రామమునకు చెందిన ఎ.20-63 సెం.ల భూమిలో, వ్యవసాయిక ఉపయోగము నుండి నివాసయోగ్యమునకు మార్చుటకు అనుమతిని కోరియున్నారు. పైన తెలిపిన ప్రతిపాదనలు కూలంకషముగ పరిశీలించిన పిదప ఈ క్రింది వివరములు పొందుపరచడమైనది.

1. బృహత్తర ప్రణాళిక ప్రకారం, సదరు ప్రతిపాదిత స్థలం వ్యవసాయ యోగ్యముగ గుర్తించడమైనది. సదరు స్థలమునకు 30అడుగుల రహదారి కోరుకొండ మరియు నేషనల్ హైవే 43 రోడ్డు మధ్య కలదు.

2. సదరు ప్రతిపాదిత స్థలం ముడిదాం గ్రామమునకు దగ్గరలో పురపాలక సరిహద్దునకు 1 కి.మీ.దూరములో ఆనుకొని యున్నది.

3. అర్జీదారు రూ.49,900/-లు (అక్షరములా నలభై తొమ్మిది వేల తొమ్మిది వందలు మాత్రము) అభివృద్ధి రుసుం క్రింద తే/09-12-1992దీన నగరాభివృద్ధి సంస్థకు చెల్లించి యున్నారు.

పైన తెలిపిన కారణముల దృష్ట్యా మరియు సదరు ప్రతిపాదిత స్థలం గ్రామములో యున్న బహు కట్టడములకు చేరువలో యున్నందున, అర్జీదారుని కోరికను అనగా భూ ఉపయోగ మార్పు, వ్యవసాయోగ్యం నుండి నివాస యోగ్యమునకు మార్పు చేయుటకు నగరాభివృద్ధి సంస్థను అనుమతిని కోరుచూ మరియు ప్రభుత్వం వారి ఆమోదము కొరకు సిఫారసు చేయవలసినదిగా కోరడమైనది.

SUBJECT NO.338 APPROVED AND RESOLVED TO RECOMMAND TO THE GOVERNMENT FOR CHANGE OF LAND USE FROM AGRICULTURAL TO RESIDENTIAL.